


నేడు ఆర్టీసీ డిపోలో వనభోజన కార్యక్రమం

ఉట్నూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన వారోత్సవాలను పురస్కరించుకొని ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం వనభోజనాలు నిర్వహిస్తున్నామని ఆర్టీసీ డిపో ఇన్‌చార్జి మేనేజర్ కల్పన తెలిపారు. కార్యక్రమానికి రీజినల్ మేనేజర్ సల్‌మాన్‌తో పాటు ఆర్టీసీ అధికారులు హాజరవుతున్నందున కార్మికులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీకి.. బిగ్ షాక్



కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీ సోయం బాపురావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

- కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీ సోయం బాపురావ్, ఆత్రం సక్కు
- బీజేపీ, బీఆర్ఎస్ ప్రభావం ఉన్న జిల్లాపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి
- భవిష్యత్తులో సోయంకు కార్పొరేషన్ పదవి?
- జైనూర్ ఘటనతో ఆదివాసీ నేతలకు పెరిగిన ప్రాధాన్యత
- ఉమ్మడి జిల్లాలో మారనున్న రాజకీయ సమీకరణలు

ఆదిలాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీకి బిగ్ షాకే తగిలింది. ఆదివాసీ ఉద్యమ నేత, మాజీ ఎంపీ సోయం బాపురావు, గురువారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కాంగ్రెస్ కండువా వేసుకున్నారు. కొన్ని రోజులుగా ఈ ఇద్దరు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం జోరుగా సాగింది. అందరూ అనుకున్నట్లుగానే కాంగ్రెస్ గూటికి చేరిపోవడంతో రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించిన ఆదివాసీల ఉద్యమంలో ఈ ఇద్దరు నేతలు కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత సోయం బాపురావ్ బీజేపీలో చేరిపోయి 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఎంపీగా గెలుపొందారు. అలాగే 2018లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆత్రం సక్కు ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ అసెంబ్లీ టికెట్ దక్కకపోవడంతో బీఆర్ఎస్ తరపున ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. గులాబీ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణ భవిష్యత్తులో పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మరడంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలుస్తోంది. ఇక మాజీ ఎంపీ సోయం బాపురావ్‌కు బీజేపీ అధిష్ఠానం రెండవ సారి టికెట్ ఇవ్వకపోవడంతో అప్పటి నుంచి ఆయన తీవ్ర అసంతృప్తితోనే ఉన్నారు. కొంతకాలంగా బీజేపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లోను బీజేపీ అభ్యర్థి తరపున ఎలాంటి ప్రచారం చేయకుండా పూర్తిగా సైలెంట్ అయిపోయారు. అయితే ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో బలమైన ఆదివాసీ నేతలుగా పేరున సోయం బాపురావ్, ఆత్రం సక్కులు ఇద్దరు కలిసి తాజాగా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు కాంగ్రెస్ పార్టీ మరింత బలపడే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిసున్నారు.

బలపడే దిశగా అడుగులు

బీజేపీ, బీఆర్ఎస్ ప్రభావం ఉన్న జిల్లాలో మరింతగా బలపడేందుకు ఏ చిన్న అవకాశం వచ్చినా వదలకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఉత్తర తెలంగాణ జిల్లాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టిని సారిస్తోంది. జిల్లాలో పూర్తిస్థాయిలో ఆదిలాబాద్, బోథ్ పాక్షికంగా ఖానాపూర్ ఆసిఫాబాద్ నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక స్థానం ఖానాపూర్ నియోజకవర్గంలో గెలిచి సరిపెట్టుకుంది. ఆసిఫాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఆదిలాబాద్ నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధించాయి. అయినా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకుంది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌కు తెరలేపినా అనుకున్నంత స్థాయిలో పార్టీలోకి వలసలు కనిపించలేవు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే సోయం బాపురావ్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముమ్మర ప్రయత్నాలు చేసినా టికెట్ హామీ ఇవ్వకపోవడంతో వెనకడు గు వేశాడు. ఆ తర్వాత బీజేపీలో ప్రాధాన్యత తగ్గడ ంతో ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు ఆయన మొగ్గు చూపినట్లు తెలుస్తో ంది. అయితే కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో దీటైన ఆదివాసీ నేతలు లేకపోవడంతో ఆ గ్యాప్‌ను పూర్తి చేసుకునేందుకే సోయం, సక్కులను పార్టీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. ఆదివాసులకు మరి ంత దగ్గరయ్యేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తుం దన్న టాక్ వినిపిస్తోంది.

సోయంకు నామినేట్ పదవి?

మాజీ ఎంపీ సోయం బాపురావ్‌కు ఏదో ఒక నామినేట్ పదవి ఇచ్చి ప్రాధాన్యతను ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నట్లు తెలిసింది. కొత్త కొమురంభీం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దానికి చైర్మన్‌గా ఆయనను నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించి జిల్లా స్థాయిలో కీలకమైన జడ్పీ చైర్మన్ పదవిని అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసుల మద్దతును కూడగట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. సోయం రాకతో ఆదిలాబాద్, బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం ఉంటుందన్న చర్చ జరుగుతుంది.

జైనూర్ అల్లర్లతో అప్రమత్తమైన ప్రభుత్వం

కొంత కాలం క్రితం జైనూర్ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ నాయకత్వాన్ని మరింతగా పెంచేందుకు అడుగులు వేస్తోంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను రంగంలోకి దింపిన ప్రభుత్వం బీజేపీ ప్రతిపక్ష పార్టీలకు దీటుగా సమాధానం చెప్పాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. రాబోయే నాలుగేళ్లలో పార్టీని మరింత బలోపేతం చేసి తిరుగులేని విజయవకాశాలను సొంతం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహరచన చేస్తోంది. ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో మెజార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ సర్పంచ్ స్థానాలను దక్కించుకోవాలన్న పట్టుతో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే మాజీ ఎంపీ సోయం బాపురావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుల చేరికలతో పార్టీకి విజయావకాశాలు ఏ మేరకు కలిసి వస్తాయోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో కనిపిస్తోంది.

ఇంట్లోకి దూరిన అడవి పంది

- గ్రామస్థుల ఆందోళన



అడవి పంది దూరిన ఇంటి వద్ద గుమిగూడిన ప్రజలు



కౌటా(బీ) గ్రామంలో ఇంట్లోకి దూరిన అడవిపంది

బోథ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జనవాసాల్లోకి అడవి జంతువులు ప్రవేశిస్తున్నాయి. అడవి పందుల సంతతి రోజురోజుకు పెరగడంతో అడవులను విడిచి గ్రామాల్లోకి దూరుతున్నాయి. గురువారం మండలంలోని కౌటా(బీ) గ్రామంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో అడవిపంది గ్రామంలోని కుమారి లక్ష్మన్న అనే వ్యక్తి ఇంట్లోకి ప్రవే శించింది. పంట పొలాల నుంచి వచ్చిన అడవి పంది రోడ్డు దాటి ఇం ట్లోకి ప్రవేశించడంతో ఇంటి కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే విషయం గ్రామస్తులకు తెలియడంతో పెద్ద సంఖ్యలో అడవిపందిని చూసేందుకు ప్రజలు గుమిగూడారు. చివరకు అడవిపందిని ఇంటినుంచి బయటకు పంపించే క్రమంలో గాయాలపాలైన పంది మృతిచెందింది. అడవి పందు లు గ్రామంలోకి ప్రవేశించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఒకరికి గాయాలు..

ఇంద్రవెల్లి: అడవి పంది దాడిలో రైతుకు గాయాలైన సంఘటన గురువారం మండలంలోని ముత్నూర్ గ్రామంలో జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన మడావి నాగోరావు గురువారం మధ్యాహ్నం మెండపల్లి శివారులో తన సొంతచేనులో పత్తి ఏరుతుండగా అడవి పంది ఆకస్మికంగా దాడి చేయడంతో కడుపులో తీవ్ర గాయాలయ్యాయి.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

- డీఆర్‌డీఏ ఐకేపీ ప్రాజెక్టు మేనేజర్



సాయిలింగిలో మహిళా సంఘాల ర్యాలీ



మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

బోథ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని ప్రాజెక్టు మేనేజర్ టి.హేమలత పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రజాదినోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని 42 గ్రామాల సంఘాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలులో భాగంగా నిరుపేద మహిళలకు అమ లుచేస్తున్న మైక్రో ఎంటర్‌ప్రైజెస్ మిల్క్ అనిమల్‌పౌల్ట్రీ మీ సేవా మహిళా క్యాంటీన్‌లో వంటి వాటిని ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. సోలార్ సెట్లు వడ్డీలేని రుణాలు తదితర కార్యక్రమాలపై వివరించారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి సీసీలు, వీవోఏలు, ఏపీఎంలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీఎస్ మాధవ్‌తో పాటు సీసీలు, సంజీవ్ ఎం.గంగాధర్, బి.గంగాధర్, శకుంతల, సుభద్ర, లక్ష్మయ్య, పోసాని, విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకాలతో మహిళలు మరింత ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని డీఆర్‌డీఏ ఏపీడీ గంగన్న అన్నారు. గురువారం మండలంలోని సాయిలింగి గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకాలపై ప్రత్యక్ష సమావేశంలో మహిళలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులైన ప్రతి మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం పరచుకోవాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై మహిళా సంఘాలకు ఐకేపీ సిబ్బంది అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మహిళలకు వివరించారు. ఇందులో కొత్తసంఘాల ఏర్పాటు న్యూ ఇంటర్‌ప్రైజెస్ గురించి, పెరటి కోళ్ళ పెంపకం, మదర్ యూనిట్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ ఏర్పాటు, కుట్టు మిషన్ స్టీచింగ్ యూనిఫామ్ గురించి ఆహార పదార్థాల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గురించి పాల ఉత్పత్తుల కోసం డైరీ ఎనిమల్స్ ఏర్పాటు, బ్యాంకులింకేజీ గురించి ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల వర్క్స్ ఏర్పాటుతో మిల్క్ పార్లర్‌లు ఏర్పాటు చేసుకోవచ్చని వారికి అవగాహన కల్పించారు. ఇందులో ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్
- జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

బజార్‌హత్నూర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నిత్యం క్రీడలు వ్యాయామం వంటి కార్యక్రమాలు చేయడం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ అన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించడానికి వచ్చిన ఆయన మాట్లాడారు. ఇటువంటి క్రీడాపోటీలను ఏర్పాటుచేయడం వలన క్రీడాకారుల మధ్య స్నేహాభావం పెంపొందుతుందని అన్నారు. అంతకుముందు రిబ్బన్ కట్‌చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పలువురు క్రికెట్‌టీమ్ సభ్యులకు అందించిన జెర్సీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కానిందే రాజారాం, బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులు దుబ్బుల చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు విద్యాసాగర, అనిత, మండల నాయకులు చట్ల గజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం సరుకులు పంపిస్తే చర్యలు

- ఇన్‌చార్జి డీడీ వసంతరావు



నిత్యవసర సరుకులు పరిశీలిస్తున్న అధికారులు

ఉట్నూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు మేలురకం సరుకులు పంపించాలని, నాసిరకం సరుకులు పంపిస్తే సంబంధించిన వారిపై చర్యలు తప్పవని గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ వసంతరావు అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఉన్న సమావేశ మందిరంలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సరుకుల టెండర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 54 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనానికి కావాల్సిన ఆహారసరుకులు, పప్పులు, ఉప్పులు మొదలుకొని నూనెలు, ఉల్లిగడ్డలు, గుడ్లు, అరటిపండ్లు తదితర వస్తువులు నాణ్యమైనవి పంపిణీ చేయాల్సిన బాధ్యత టెండర్ పొందిన వ్యాపారులేదన్నారు. విద్యార్థుల ఆహార విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేయాల్సిన సరుకులలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సూచించారు. గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ రామనాథం, ఏటీడీఓలు, క్రాంతికుమార్, అమిత్‌కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు బానోత్ యశోద, త్రివేణిలతో పాటు జీసీసీ అధికారులు గులాబ్‌సింగ్, యశ్వంత్‌రావు, గోవింద్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనవరి నుంచి ఏప్రిల్ వరకు కావాల్సిన సరుకుల నాణ్యతను పరిశీలించారు.

ప్రతిభను గుర్తించాలి : డీఈవో

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 05 (ఆంధ్రజ్యోతి) : ప్రతి పిల్లవాడిలో ఏదో ఒక టాలెంట్ దాగి ఉంటుందని, దానికి వైకల్యాం అడ్డుకాకుడదని డీఈఓ ప్రణీత అన్నారు. గురువారం భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దీనికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కేంద్రం చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం నృత్యాలు చేసిన విద్యార్థులకు డీఈఓ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సోమయ్య, సెక్టోరియల్ అధికారులు కంటే నర్సయ్య, సూజత్ అలీ, కిరణ్, కేంద్రం ఐఈఆర్పీలు కృష్ణవేణి, రాజన్న, గంభీర్, నరేష్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 05 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో ప్రతి పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తు సలహాలు, సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆరోగ్య పాఠశాలపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల విద్యార్థులు తయారు చేసిన చార్ట్‌లు, పలు అంశాలపై రూపొందించిన చిత్రలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. కలెక్టర్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వం కూడా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. సమావేశంలో డీఈఓ ప్రణీత, ఆయా శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరడిగొండలో కళాకారుల ప్రదర్శన

నేరడిగొండ, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు రోల్‌మామడ, కిష్టాపూర్ గ్రామాల్లో గురువారం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలపై కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆరుగ్యారంటీలు, 500కే గ్యాస్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కలీం, ఎంఆర్ఐ నాగోరావ్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి, కళాకారులు గేడం అశీష్, శంకర్, నగేష్, దూర్పత, రమేష్ పాల్గొన్నారు.



నేరడిగొండలో ప్రజాపాలన విజయోత్సవాలపై కళాకారుల ప్రదర్శన

బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ని కలిసిన వీఆర్ఏ జేఏసీ

నేరడిగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ జిల్లా వీఆర్ఏ జేఏసీసభ్యులు గురువారం నేరడిగొండ మండల కేంద్రంలో గల బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవోనంబర్ 81 ప్రకారం 61 సంవత్సరాల వయస్సు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇప్పించుట గురించి అసెంబ్లీలో ప్రస్తావించి తమకు న్యాయం జరిగేలా చూడాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తా విస్తానని, అదేవిధంగా తమ పార్టీ నాయకత్వానితో కూడా చర్చిం చి న్యాయం జరిగేలా అసెంబ్లీలో గళమెత్తుతామని అన్నారు.

కళాశాలను తనిఖీ చేసిన డీఐఈవో



కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో రవీందర్

ఇంద్రవెల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహణ సంబంధిత రికార్డులు పరిశీలించారు. తరగతుల నిర్వహణ, క్లాసుల నిర్వహణ కళాశాలకు హాజరు కాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మారుతి, అధ్యాపకులు సరితా, రాణి, శివరాజ్, రవి, ఈశ్వర్, వెంకటేష్, దళిత, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి : తుడుం దెబ్బ

ఉట్నూర్, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ఐదోషెడ్యుల్డ్ ప్రాంతంలో ఆదివాసీ యువ తకు ఉద్యోగఅవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం వెంటనే స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడందెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ గోడంగణేష్, జిల్లా రాయిసెంటర్ అధ్యక్షులు మేస్రం దుర్గుపటేల్ డిమాండ్ చేశారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 9న ఆదివాసుల పోరాట దినోత్సవంను ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నామని జిల్లాలోని ఆదివాసీ గిరిజనులందరూ ప్రజా ప్రతినిధులు తరలిరా వాలన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదివాసీ హక్కుల చట్టాలు ప్రభుత్వ ఉత్తర్వుల ఉల్లంఘన జరుగుతుందని ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టి ఆదివాసుల అస్తిత్వాన్ని కాపాడుకునే సందర్భంగా ఇంద్రవెల్లిలో ఆదివాసీ పోరాట దినోత్సవంను నిర్వహిస్తున్నా మన్నారు. చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, గత ప్రభుత్వం 11 కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతు చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో విద్య, వైద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఆదివాసులకు ఇవ్వాలని, జైనూర్ సంఘటనలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, మిశ్రమ నీలాబాయి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని తది తర డిమాండ్లను అమలు చేయాలన్నారు. సమావేశంలో తుడందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూరుదాదిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టిమనోజ్, జిల్లా మహిళ నాయకురాలు పెందూరుపుష్పరాణి, సార్‌మేడి సలాందేవ్‌రావు, త్రియంబక్, కొట్నాక్ బారికరావు, పురకచిత్రులు పాల్గొన్నారు.

ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

సిరికొండ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సిరికొండ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శివరామ్‌ని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై శివరామ్‌ని నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్ర రఘురాం, ఎండీ రంజాన్, కంచం లక్ష్మణ్, యస్కే ఇమామ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

ఇచ్చోడ, డిసెంబరు, 5(ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ పట్టణ గ్రామాభివృద్ధి కమిటీని ఆ గ్రామ ప్రజలందరూ కలిసి గురువారం షార్ప్ గార్డెన్‌లో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ నూతన గౌరవ అధ్యక్షుడిగా అన్నెల లక్ష్మణ్, అధ్యక్షుడిగా పెరుమండ్ల నారాయణ, ఉపాధ్యక్షులుగా గుమ్మడి భీంరెడ్డి, అబ్దుల్ సాబీర్, జల్లెజాకు, గొలుసుల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట సురేష్, కోశాధికారిగా వేణుగోపాల చారి తదితరులను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు పేర్కొన్నారు. వీరితో పాటు మరో 25 మందిని వివిధ భాగాల్లో ఎనుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొలువుదీరిన నూతన కార్యవర్గ సభ్యులు ఇచ్చోడ గ్రామాభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ఇచ్చోడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో గురువారం టీఎస్ యూటీఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా జనరల్ సెక్రటరీ ఆశోక్, గణేష్‌లు తెలిపారు. మండల అధ్యక్షుడిగా ఎం.రాజేందర్, జనరల్ సెక్రటరీగా శ్యాం సుందర్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పట్ల కార్యవర్గం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఇచ్చోడ మాజీ ఉదయ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాలకు ప్రత్యేక నిధుల ప్రకటనపై హర్షం

ఇచ్చోడ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ గ్రామాలకు ప్రత్యేకనిధుల ప్రకటనపై కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు గురువారం ఇచ్చోడలో హర్షం వ్యక్తం చేసి టపాసులను కాల్చారు. ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు వచ్చి ఏజెన్సీ గ్రామాలకు రోడ్లు, డ్రైన్లు, తదితర మౌలికవసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలని సీఎం కార్యాలయం కోరినట్లు బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజేందర్ తెలిపారు. కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, బోథ్ చైర్మన్ గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిమూద్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, నాయకులు లక్ష్మణ్, ముస్తఫా పాల్గొన్నారు.

ఎన్‌సీసీ 2వ వార్షిక శిక్షణ శిబిరం ముగింపు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 05 (ఆంధ్రజ్యోతి) : దేశ రక్షణలో భాగస్వాములు కావాలనే విద్యార్థులకు ఎన్‌సీసీ వేదికని, పదిరోజుల క్యాంపులో ఎన్‌సీసీ లక్ష్యాలు, కర్తవ్యాలతోపాటు ఇతర అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని కమాండింగ్ ఆఫీసర్ కల్నాల్‌వికాస్ శర్మ అన్నారు. గురువారం డీటీసీలో ఎన్‌సీసీ 2వ వార్షిక శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ముందుగా కెడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న కెడెట్లకు మెడల్స్ అందించారు. కార్యక్రమంలో కెప్టెన్ జగ్గరాం, లెఫ్టినెంట్ ఐలయ్య, ప్రశాంత్, వివిధ స్కూళ్లకు చెం దిన ఎన్‌సీసీ కెడెట్లు, సీనియర్ జేసీఓ భగీరత్, శిక్షణ జేసీఓ బ్రిజేష్ పాల్గొన్నారు.

అయ్యప్ప పల్లకి ఊరేగింపు

భీంపూర్ , డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నిపానిలో గురువారం అయ్యప్ప మాలధారులు అయ్యప్ప పల్లకిని ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భజనలు చేస్తూ నృత్యాలు చేశారు. ఈ ఊరేగింపులో వివిధ గ్రామ అయ్యప్ప స్వాములు, భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఊరే గింపులో అయ్యప్ప మాలధారులు అనిల్ జాదవ్, కుంటా మనీ ష్‌రెడ్డి, లచ్చన్న సాత్ గారి విలాస్, అనిల్, రాజు, సుధార్, ప్రజ్వాల్, ప్రభాకర్, రింగని వసంత్‌రావు, రామన్న ఉన్నారు.

కెనాల్ కాలువలో స్తంభాలు


కాలువలో ఏర్పాటు చేసిన స్తంభం

భీంపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అధికారులు ఏ కార్యక్రమం నిర్వహించిన ప్రజా సంక్షేమం కోసమే ప్రజలు సురక్షితంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు ప్రజలదరికి చేర్చాలి కాని ఇక్కడ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. విద్యుత్ స్తంభం అమర్చే ముందు పది కాలాల పాటు సురక్షితంగా ఉండేలా చూడాలి కాని అడ్డగోలుగా ఇష్టం వచ్చిన రీతిలో విద్యుత్ స్తంభాలను అమర్చితే అది ప్రజల ప్రాణాల మీదకే వస్తుంది. అది గమనించకపోవడం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. వివరాల్లోకి వెళితే తాంసి మండలంలోని ఇదుల్ల, సావర్గం, భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామాల నడుమ శివారు ప్రాంతాల్లో 11/33 కేవీ విద్యుత్ స్తంభాలను వేశారు. ఆ విద్యుత్ స్తంభాలు అడ్డగో లుగా కాలువలో అమర్చడంతో అప్పుడే వంగి పోయాయి. కొన్ని స్తంభాలు పత్తి చేనులో పడిపోయాయి. విద్యుత్ శాఖ అధికారులకు స్థలం కూడా లేక కాదు స్థలం ఉంది అని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కాలువలో వేసిన విద్యుత్ స్తంభా లను తొలగించి కాలువ బయట ప్రాంతంలో అమర్చాలని ఈ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం


పిల్లలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో రాథోడ్ ఉదయ్ రావు

గుడిహత్నూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని గురువారం ఎమ్మార్సీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రాథోడ్ ఉదయ్‌రావు మాట్లాడుతూ మానసిక, శారీరక దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు వెంకన్న, డాక్టర్ శ్రావణ్, సీఎస్‌వో ప్రదీప్, సీఆర్పీ నాగోరావు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు


ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

తాంసి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగం గా గురువారం మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నుంచి మహిళలకు అందుతున్న ఆర్థికసహాయం గురించి ఇతర స్కీముల గురించి మహిళా సంఘాలకు వివరించారు. ఎంత మేరకు రుణాలు తీసుకొని వాటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకున్నారో అడిగి విషయాలు తెలుసుకున్నారు. మహిళా సంఘాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలలో మహిళాసంఘాలు పాల్గొని అవకతవకాలను సద్విని యోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఘనంగా ముగిసిన విఠల రుక్మిణి ఆలయ వేడుకలు

తలమడుగు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం పల్సి(కే) గ్రామంలో గల విఠల రుక్మిణి ఆలయ 5వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈనెల 2 నుంచి ప్రారంభమైన ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు గురువారంతో ముగి సాయి. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిరోజు సద్గురులతో మహారాజులతో వివిధ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు రోజున ఆలయంలో మహారాష్ట్రలోని పండరీపురం నుంచి వచ్చిన ప్రసాద్ మహారాజ్ సంకీర్తనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

విఠల రుక్మాబాయి చూపిన సన్మార్గంలో నడుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో గ్రామ పటేల్ రాము, మాజీ సర్పంచ్ పాయల్ జ్ఞానేశ్వర్, సుంకిడి మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, జాదవ్ కిషన్ మహా రాజ్, ఉమ్మరి మాధవరావు పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ యాదవ్, గణేష్ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్‌లో పార్కింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 05 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వినాయక్ చౌక్‌లో రైతు బజార్‌లో నిత్యం కూరగాయల కోసం వచ్చే వారికి పార్కింగ్ సమస్య ఎదురవుతుంది. రైతు బజార్ నుంచి వినాయక్ చౌక్ వరకు రోడ్డు పొడవున వాహనాలను నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. దీన్ని గ్రహించిన మార్కెటింగ్ అధికారులు రైతుబజార్‌లో వరుస క్రమంలో లేకుండా ఉన్న దుకాణాలను పోలీసులు, మున్సిపల్ అధికారుల సాయంతో తొలగించారు. మార్కెటింగ్ అధికారి గజానంద్ ఆధ్వర్యంలో మార్కెట్ బయట దుకాణాలు వేసిన వారికి లోపల స్థలం చూపించి అక్కడ దుకాణాలు పెట్టుకునేలా అవకాశం కల్పించారు. వన్‌టౌన్ సీఐ సునీల్, ఎస్సై అశోక్‌తోపాటు ట్రాఫిక్ పోలీసులు వ్యాపారస్తులు, రైతులతో మాట్లాడి ట్రాఫిక్, పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ అధికారి గజానంద్ మాట్లాడుతూ రైతు బజార్‌కు వచ్చే వినియోగదారులకు పార్కింగ్ సమస్య తీవ్రమైందన్నారు. దీన్ని దృష్టిలో ఉం చుకొని వరుస క్రమంలో లేని దుకాణాలను లోపల స్థలం కేటాయించడం జరిగిం దన్నారు.

అయ్యప్ప స్వామి దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే


సోనాల రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

బోథ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సోనాల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నరేందర్ నిర్వహించిన భిక్ష కార్యక్రమంలో గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్షలతో అధ్యాత్మిక భావన పెరగడంతో పాటు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బోథ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కనుగుట్ట పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని బోథ్‌నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు. గురువారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాఠశాలలో సమస్యలను ఆయన వివరించారు. మౌలికవసతుల కల్పనకు గాను తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు


విద్యార్థులు గీసిన చిత్రాలు

బోథ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని సోనాల గ్రామం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు అంశాల వారీగా ఉపాధ్యాయులు పోటీలను నిర్వహిస్తున్నారు. గురువారం చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఆరోగ్యపాఠశాల అంశాలను ఇతివృత్తంగా తీసుకుని వివిధ రకాల చిత్రాలు ప్రదర్శించారు. ఉత్తమ చిత్ర లేఖనం గావించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆశన్న యాదవ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేశ్‌ముఖ్ సచిన్‌తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రారంభం అయిన బోర్లకుంట జాతర

భీంపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నిపాని పిప్పల్‌కోటి శివారులో ప్రాంతంలో ఉన్న ధవల్ మాలిక్ బాబా బోర్లకుంట జాతర గురువారం ప్రారంభం అయింది. ఈ జాతర శనివారంతో ముగుస్తుందని ఈ జాతర పిప్పిల్‌కోటి, నిపాని, గొల్లఘడ్, తాంసి (కే) గ్రామాల ఆధ్వర్యంలో జరుపుకుంటున్నామని ముజవారి షేక్ అఫ్రోజ్ తెలిపారు.

నలుగురు గంజాయి నిందితుల అరెస్టు

మావల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గంజాయి తన పత్తి చేనులో పండించి పట్టణంలోని నిందితులకు అమ్ముతుండగా సంఘటన స్థలంలో నలుగురు నిందితులను పట్టుకున్నట్లు ఆదిలాబాద్ గ్రామీణ సీఐ కె.ఫణీందర్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బేల మండలం సాంగ్వికి చెందిన తుమరం దేవురం తన పత్తి చేనులో గంజాయి పండిస్తూ పట్టణంలోని కొమరి లక్ష్మణ్, మంద సురేష్, హుస్సేన్‌లకు కిలో పది వేల చొప్పున అమ్మడానికి మాట్లాడుకున్నాడు. తన పత్తి చేను వద్ద పండించి ఎండ బెట్టిన 500 గ్రాముల గంజాయిని ముగ్గురికి గురువారం బాలాజీనగర్ కేంద్రీ విశ్వ విద్యాలయం సమీపంలో అమ్ముతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మావల ఎస్ఐ, సిబ్బంది సంఘటన స్థలంలో నిందితులను పారిపోతుండగా పట్టుకున్నారని తెలియజేశారు. వీరి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, 500 గ్రాముల గంజాయిని, రూ.15 వేల నగదును స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలిం చామని ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో మావల ఎస్సై విష్ణు వర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీలో ప్రభుత్వం విఫలం

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తలమడుగు , డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు కొందరికే రుణమాఫీ చేస్తుందని అనిల్ జాదవ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం మండలంలోని బరంపూర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూయ ప్రతి రైతుకు ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. మండలంలో సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. కొంత మంది రైతులు ఎమ్మెల్యేకు రుణమాఫీపై విన్నవించారు. అదే విధంగా ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు.

బావిలో దూకి ఒకరి ఆత్మహత్య

తలమడుగు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోనాపూర్ గ్రామానికి చెందిన టేకం బాబురావు (35) కడుపు నొప్పి బాధ భరించలేక వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తలమడుగు ఎస్సై బి.అంజమ్మ తెలిపారు. మృతుడు గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతూ ఆ బాధ భరించలేక బుధవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. భార్య టేకం లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతులు నూనె గింజ పంటల సాగు విస్తీర్ణం పెంచాలి

పెంబి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రైతులు నూనె గింజ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సేవ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ అన్నారు. గురువారం మండలంలోని మ్యాక్స్ సహకార సంఘంలో వ్యవసాయ శాఖ సంఘంలో భారత నూనె గింజల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రబీలో సాగు చేయదగిన నూనెగింజ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఖానాపూర్ డివిజన్ ఏడీ సుజాత, నిర్మల్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ఏవో భాస్కర్, మండల వ్యవసాయ అధికారి నవీన్, ఏఈవోలు రాజ్ కుమార్, లక్ష్మణ్, పెంబి మ్యాక్స్ వైస్ చైర్మన్ రాజేందర్, మండల రైతులు పాల్గొన్నారు.

గ్యారంటీల అమలులో కాంగ్రెస్ గారడీ

● ముథోల్ ఎమ్మెల్యే పవార్ రాంరావ్ పాటిల్


నిరసన సభలో మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్

భైంసా, డిసెంబరు 5 : మోసపూరిత పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల అమలులో గారడీతో ప్రజలను మభ్యపెడుతోందని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ ఆరోపించారు. గురువారం భైంసాలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన సభలో కాంగ్రెస్ పాలన తీరుపై ధ్వజమెత్తారు. హమీల అమలును విస్మరిస్తున్న ప్రభుత్వం ప్రజలకు తప్పుదోవ పట్టించే రీతిలో వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలు, ఆరు గ్యారెంటీల అమలును పూర్తిగా విస్మరించి ప్రజలకు తీరని అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, కళ్యాణలక్ష్మీకి తులం బంగారం, ఇంటర్ బాలకలకు స్కూటీలు, ఉపకార వేతనాలు ఎమయ్యాయని ప్రశ్నించారు. అభివృద్ధి పనుల మంజూరి విషయంలో ప్రభుత్వం పక్షపాత ధోరణి విధానాలతో వివక్షత చూపుతున్నప్పటికి అశించిన మేర ప్రగతికి బాటలు వేస్తున్నానని వివరించారు. గత ప్రభుత్వ హయంలో దెబ్బతిన్న సిరాల ప్రాజెక్టు మరమ్మత్తు పనులకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయించి ఆయకట్టు రైతాంగానికి ఆదుకునే దిశగా చర్యలు చేపట్టినట్లుగా తెలిపారు. ఏరియా ఆసుపత్రిని పూర్తి స్థాయిలో అధునీకరింపచేసి రోగులకు మెరుగైన రీతిలో వైద్య సేవలు అందేలా బాధ్యతాయుతంగా కృషి చేసానని పేర్కొన్నారు.

● మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిపై ధ్వజమెత్తిన బీజేపీ ప్రతినిధులు

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చేపట్టిన నిరసన సభలో బీజేపీ ప్రతినిధులు ఆద్యాంతం ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిపై ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టడం కంటే మాజీ ఎమ్మెల్యేపై ఆరోపణలు, విమర్శలు , దూషణలకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. ప్రోగ్రామ్ కన్వీనర్ రాజేష్‌బాబు, ప్రతినిధులు సాంవ్లీ రమేష్, సోలంకే భీంరావ్‌తో పాటు పలువురు ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరును అక్షేపిస్తూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా ఉండి నియోజక వర్గ అభివృద్ధిని విస్మరించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్రస్తుతం స్వార్థపూరితంగా అధికార పార్టీలో చేరి ప్రజలను తప్పుదోవ పట్టించే రీతిలో వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఉపాధి హమీ పనులను తానే మంజూరి చేయించినట్లుగా ప్రోసిడింగ్ కాపీలను అందిస్తూ మోసపూరిత విధానాలను అవలంబిస్తున్నాడని దుయ్యబట్టారు. పదవీలో ఉన్నపుడు చేయలేని అభివృద్ధిని ఇప్పుడు చేస్తానంటే ఏలా నమ్మమంటావ్ అంటూ ప్రశ్నించారు. తీరు మార్చుకోకుంటే మరోమారు గుణపాఠం నేర్చుకోక తప్పదని వెల్లడించారు. ఇందులో పార్టీ రాష్ట్ర ప్రతినిధులు రావుల రాంనాథ్, మెడిసెమ్మె రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగర్ నారాయణరెడ్డి, గోపాల్ సర్డా, జిల్లా ఉపాధ్యక్షులు తాల్లోడ్ శ్రీనివాస్, పార్టీ జిల్లా సభ్యత్వ కోఆర్డినేటర్ సుష్మారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కపిల్ షిండె, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్‌తో పాటు నియోజక వర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.

● బైక్ ర్యాలీకి అనుమతి నిరాకరణతో ఆందోళన

పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో బీజేపీ నిర్వహించ తలపెట్టిన బైక్ ర్యాలీకి పోలీసు శాఖ అనుమతి నిరాకరించింది. జిల్లాలో 30 పోలీసు యాక్టు అమలులోనున్నందున ఎలాంటి ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేనట్లుగా పోలీసు అధికారులు వెల్లడించారు. అనుమతి నిరాకరించడాన్ని నిరసిస్తూ ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్, ప్రోగ్రామ్ కన్వీనర్ రాజేష్ బాబు, కోకన్వీనర్ తాడేవార్ సాయినాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి గంగాధర్‌ల నేతృత్వంలో బీజేపీ శ్రేణులు ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ నుంచి జాతీయ రహదారి వరకు తరలివచ్చి ఆందోళనలు చేపట్టారు. జాతీయ రహదారిపై భైఠాయించి రాస్తారోకో చేపట్టారు. పోలీసు శాఖ తీరును నిరసిస్తూ ప్రదర్శనలు చేపట్టి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు.


జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీజేపీ శ్రేణులు

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు హేయమైన చర్య

భైంసా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అప్రజాస్వామిక విధానాలతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాస గృహంలో పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ ముథోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ సభ్యుడు డా.కిరణ్ కోమ్రేవార్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ఫోన్‌లో ఇక్కడి విలేకరులకు మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైనే అక్రమంగా కేసు నమోదు చేసి అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. నిర్బంధ విధానాలతో ప్రతిపక్షాలను అణగదొక్కాలనే విధానాలను అవలంభించడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ప్రశ్నించే నాయకుల గొంతులు నొక్కాలనే విధానాలకు స్వస్తి పలకాలన్నారు.

పార్టీ మారుతున్నట్లుగా దుష్ప్రచారానికి పాల్పడితే సహించను

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోస్లే మోహన్‌రావ్ పాటిల్

భైంసా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తాను పార్టీ మారుస్తున్నట్లు దుష్ప్రచారానికి పాల్పడితే సహించబోనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోస్లే మోహన్‌రావ్ పాటిల్ వెల్లడించారు. గురువారం స్థానికంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రాణమున్నంత వరకు బీజేపీలోనే కొనసాగుతానని, పార్టీ మారే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొన్ని రోజులుగా కొంత మంది తాను పార్టీని వీడుతున్నట్లుగా అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ తాను బీజేపీని వీడబోనని స్పష్టం చేశారు. ఒక వర్గం తమ కుట్రపూరిత విధానాలతో తనపై కక్ష్య సాధింపు కొరకు, రాజకీయంగా అణగదొక్కేందుకు ఇలాంటి దిగజారుడు ప్రచారానికి తెరలేపారని వివరించారు. ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో మోహన్‌రావ్ ప్రజా ట్రస్టును ఏర్పాటు చేసి విస్తృత సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావ్ పాటిల్ కార్యక్రమం పేరిట నియోజక వర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో పర్యటించి పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసానని వివరించారు. రాబోయే శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసే లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నానని వెల్లడించారు. తన గురించి అనుచితంగా ఎవరైనా ప్రవర్తిస్తే తగు రీతిలో గుణపాఠం నేర్పుతానని హెచ్చరించారు

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాల ర్యాలీ



భైంసాలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ

భైంసా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) ; మున్సిపల్ కేంద్రమైన భైంసాలో గురువారం ప్రజాపాలన విజయోత్సవ సంబరాల ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ప్రధాన రోడ్డు మార్గాల్లో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి నిర్మల్ క్రాస్ రోడ్ వరకు నిర్వహించిన ర్యాలీలో మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో పాటు ఉద్యోగ, యువజన సంఘాల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నాయి. అనంతరం బస్టాండ్ ఎదుట ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రదర్శనలు చేపట్టారు. ఇందులో మున్సిపల్ మేనేజర్ గౌరీష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అనీష్‌తో పాటు వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

ప్రిన్స్టన్ ఫౌండేషన్ నేషనల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఆర్జీయూకేటీ విద్యార్థులు

బాసర, డిసెంబరు, 5 : (ఆంధ్రజ్యోతి) : ఆర్జీయూకేటీ బాసరలో ఇంజనీరింగ్ ద్వితీయ, నాలుగో సంవత్సరం విద్యార్థినిలు ప్రిన్స్టన్ ఫౌండేషన్ పీస్ అండ్ లెర్నింగ్ న్యూ జెర్సీ అమెరికా సంస్థ అందించే స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినిలైన కాకర్ల సింధూర, కదలి ఫణి విష్ణుశ్రీ, తాతిరెడ్డి ధరణి, నల్ల పల్లవిలను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అభినందించారు. ప్రతిభ ఆధారంగా ఈ స్కాలర్‌షిప్‌ల ఎంపిక జరుగుతుందని వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో ఐఐఎఫ్ టీ. ప్రొఫెసర్ మురళి దర్శన్, ఏవో రణధీర్ సాగి, స్కాలర్ షిప్ సెక్షన్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జీ డాక్టర్ విఠల్, శ్వేత, సమీనా, బేగం, చిన్నా రెడ్డి, హిమబిందు, నవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు పురస్కారాలు

నర్సాపూర్(జి), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఎన్‌సీసీ రెండవ వార్షిక శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో 32వ తెలంగాణ కమాండింగ్ అధికారి కల్నల్ వికాస్ శర్మ, మూడవ శ్రేణి ఎన్. సాయినాథ్ ఎన్‌సీసీ అధికారి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నర్సాపూర్(జి)లకు ఉత్తమ ఎన్‌సీసీ విద్యాసంస్థల పురస్కారాన్ని అందజేశారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మె నోటీసు అందజేత

లోకేశ్వరం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఎస్ఏ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం లోకేశ్వరం మండల విద్యాధికారి బి. చంద్రకాంత్‌కు ఆల్ వింగ్స్ తరపున సమ్మె నోటీసు అందజేశారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 6, 7 తేదీల్లో రిలే దీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆ రెండు రోజుల్లో ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే 10వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని నోటీసులో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది, తదిలరులు పాల్గొన్నారు.

క్రీడా సంబురాలకు వేళాయే



● రేపటి నుంచి సీఎంకప్ పోటీలు ● గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహణ ● ఏర్పాట్లు చేసిన జిల్లా యువజన, క్రీడలశాఖ ● ప్రతిభ చాటేందుకు సిద్ధమైన క్రీడాకారులు

భైంసా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల క్రీడా ప్రతిభను వెలుగు తీసేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా సీఎం కప్-2024 పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనుంది. గ్రామాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు, వారి ప్రతిభను చాటుకునేందుకు ఈ కార్యక్రమం వేదిక కానుంది. అందుకు సంబంధించి షెడ్యూల్ ఇటీవలే ప్రకటించారు. జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో అండర్-14 నుంచి అండర్-28తో పాటు సీనియర్ మహిళా, పురుషుల విభాగాల్లో వివిధ కేటగిరిల్లో పోటీలను నిర్వహించనున్నారు.

● 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో..

గ్రామ పంచాయతీ స్థాయిలో ఈనెల 7, 8 తేదీల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు గ్రామ పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో మెరిట్, ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు.

● మండల/మున్సిపాల్టీల్లో..

గ్రామ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారు. వీటితో పాటు పురపాలిక స్థాయిలో సైతం వేరు గా ఈ నెల 10 నుంచి 12వ తేదీల వరకు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా క్రీడలు నిర్వహించనున్నారు. ఇందులో గెలు పొందిన క్రీడాకారుకు మండల/పురపాలిక కమిటీల ఆధ్వర్యంలో మెరి ట్, ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు. గెలుపొందిన క్రీడాకారుల వివరాలు ఈ నెల 12వ తేదీ వరకు డీవైఎస్‌వో కార్యాలయంలో సమర్పించాలి.



● జిల్లాస్థాయి పోటీలు

మండల/పురపాలిక స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఇందులో అథ్లెటిక్స్, ఫుల్‌బాల్, కబడ్డీ, వాలీబాల్, యోగా, చదరంగం, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, కిక్‌బాక్సింగ్ పోటీలు నిర్వహించనున్నారు. ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు 11 రకాల పోటీలు జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణంలో జరుగను న్నాయి. గెలుపొందిన క్రీడాకారులకు మెరిట్, ప్రశంసాపత్రాలు, రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారు.



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

● 7 రోజుల పాటు రాష్ట్రస్థాయి

జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈనెల 27 నుంచి జనవరి 2వ తేది 2025 వరకు 7 రోజుల పాటు హైదరాబాద్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

● రూ.లక్ష గెలుచుకునే అవకాశం..

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ స్థానం నిలిచిన జట్టుకు రూ.లక్ష, ద్వితీయ స్థానం జట్టుకు రూ. 75వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 50వేలు, వ్యక్తిగత క్రీడాంశాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 20వేలు, ద్వితీయ విజేతకు రూ. 15వేలు, తృతీయ స్థానంలో నిలిచిన విజేతకు రూ. 10వేలు నగదు రూపంలో సీఎం కప్-2024తో పాటుగా అందజేయనున్నారు.



క్రీడాకారులకు సదావకాశం



● శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా యువజనుల, క్రీడల శాఖాధికారి, నిర్మల్

క్రీడల్లో ఉత్తమప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నగదుతోపాటు ప్రశంసాపత్రాలను అందజేయనున్నారు. రాష్ట్రస్థాయిలో రాణించిన వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. వయసు ధ్రువీకరణ పత్రం, 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్‌కార్డుతో సీఎంకప్ 2024కు ఆన్‌లైన్‌లో గ్రామస్థాయిలో 6న, జిల్లా స్థాయికి 15వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

భక్తి





కల్లూరు సాయిబాబా ఆలయం

భక్తుల కొంగు బంగారం కల్లూరు సాయిబాబా ఆలయం

● ఈనెల 7నుంచి దత్త జయంతి ఉత్సవాలు ● ఉత్సవాలకు ఆలయం ముస్తాబు

కుంటాల, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): కుంటాల మండలంలోని కల్లూరు దత్త వెంకసాయి మందిరం కోరిన భక్తులు కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా మారింది. భైంసా- నిర్మల్ రహదారిపై కల్లూరు గ్రామంలో ఈ ఆలయం ఉండుట వలన నిర్మల్ నుండి బాసర వెళ్లే భక్తులు, వినాయక చవితి నవ రాత్రుల్లో పాలజ్ వెళ్లే భక్తులు ఈ ఆలయాన్ని ప్రత్యేకంగా దర్శించుకుంటారు. అంతేగాకుండా ప్రతీ గురువారం, పండగ రోజులలో ఈ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. ప్రతీ గురువారం లోకేశ్వరం, భైంసా, దిలావర్‌పూ, తదితర మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో కాలినడకన వస్తుంటారు మధ్యాహ్న హారతి సమయంలో ప్రతి గురువారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోతోంది. ఈ ఆయంలో వృద్ధులకు, నిరాశ్రయులకు ప్రతీ రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో అన్నదానం ఉంటుంది. ఈ అన్నదానంలో వృద్ధులు, నిరాశ్రయులు పాల్గొని ప్రతినిత్యం సాయినామస్మరణలో నిమగ్నమైతారు గురువారం వందల సంఖ్యలో వచ్చిన భక్తులందరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపడతారు. ఈ ఆలయ ప్రాంగణంలో ధుని మందిరం ఉంది గతంలో ఇక్కడ కరువు కాటకాలు ఏర్పడినప్పుడు షిర్డి నుండి ధుని తీసుకవచ్చి ఇక్కడ ధుని మందిరం ఏర్పాటు చేశారు. ప్రతీరోజు ఆలయానికి వచ్చే భక్తులు కోరికలు నెరవేరాలని ఈ ధునిలో కొబ్బరికాయలతోపాటు వేద పండితులు అందజేసే నవధాన్యాలు తదిరత వాటిని వేస్తారు. ఈ ధుని నిరంతరం జ్వలిస్తూనే ఉంటుంది.

40 ఏళ్లుగా వెలుగుతున్న నంద దీపం

ఈ ఆలయ ప్రాంగణంలో గత 40 ఏళ్ల నుంచి నంద దీపం వెలుగుతూనే ఉంటుంది. గతంలో సికింద్రాబాద్‌కు చెందిన ఉమామహేశ్వర్ అనే భక్తుడు ఆయన కోరికలు నెరవేరడంతో 1983లో నంద దీపాన్ని నిర్మించి ఏర్పాటు చేశాడు. ఈ నంద దీపం ప్రారంభానికి మహారాష్ట్రలోని పరిడసింగ్ గ్రామానికి చెందిన భక్తురాలు సతీ అనసూయ మాతా ఈ దీపాన్ని వెలిగించారు. అప్పటి నుంచి నిరంతరం దీపం వెలుగుతూనే ఉంటుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపంలో నూనె, వత్తులను ఏర్పాటు చేసి ఈ దీపాన్ని వెలిగిస్తూనే ఉంటారు. దీపం పక్కన ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ వ్రతాలు చేపడతారు. రైతులు మృగశిర కార్తె ఆరంభంలో నూతన వ్యవసాయ పనులకు శ్రీకారం చూట్టే ముందు ఇక్కడ సాయిబాబా ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు చేస్తారు. మృగశిర కార్తె ఆరంభంలో ప్రతి గురు, శని, సోమవారాల్లో వందల సంఖ్యలో సత్యనారాయణ వ్రతాలను చేస్తుంటారు. కరీంనగర్‌కు చెందిన ప్రభాకర్ మహారాజ్ దాతల సహకారంతో ఈ ఆలయాన్ని షిర్డి తరహాలో నిర్మించాడు. ఆ తర్వాత ఆయన అనారోగ్యంతో మృతి చెందడంతో 7 లక్షల వ్యయంతో దాతల ఆయన పేరున ధ్యానమందిరం నిర్మించారు. ప్రతియేటా పుణ్యతిథి నిర్వహిస్తారు. ఈ ఆలయంలో భక్తులు సమర్పించిన ఆవుల కొరకు గోశాల ఏర్పాటు చేశారు. గోశాల నిర్వాహణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. గోవులకు ప్రతీ గురువారం దాదాపు 50 కిలోల వరకు బెల్లం గోవులకు తినిపిస్తారు.

7 నుంచి దత్త జయంతి ఉత్సవాలు

ఈ ఆలయంలో ప్రతీ ఏడాది డిసెంబరు మాసంలో దత్త జయంతి ఉత్సవాలను నిర్వహిస్తారు. వారం రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు భైంసా, నిర్మల్‌తో పాటు హైదరాబాద్, మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. వేద పండితుల మంత్రోశ్చరణాల మధ్య ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 7వ తేది నుండి 15వ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. 7న విఘ్నేశ్వర పూజ, దత్త వెంకటసాయి దేవతల పూర్ణాభిషేక పూజలు, కళశ స్థాపన, శ్రీగురు చరిత్ర, దత్త పురాణం, సాయిబాబా స్వచ్చరిత్ర, గజానన్ విజయం, శ్రీపాద వల్లభ చరితామృతం, సప్తాహ పారాయణంలు, ఓం సాయి శ్రీసాయి జయజయసాయి అఖండ సాయి నామ సప్తాహ ప్రారంభం. 15వ తేదీ వరకు సంకీర్తన కార్యక్రమం కొనసాగనుంది. 13న శ్రీ విఘ్నేశ్వర పూజ, నవగ్రహ పూజ, మండపారాధన, దత్తాత్రి అభిషేకం, అగ్ని ప్రతిష్ఠ, మహాత్మీయుల దివ్యప్రవచనములు శ్రీబబ్రుమహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. 14న శ్రీ మహాపశుపత హోమం అఖండ సాయి నామ సంకీర్తన, పారాయణంలు సమాప్తి, ప్రదోషాకాల పూజ, నీరాజన మంత్రపుష్పము, ప్రసాదము, దత్తాత్రేయ స్వామి మహాపూజ శ్రీ గంగాధర్ గిరి మహారాజ్ కారేగాంచే నిర్వహించనున్నారు. 15న పశుపతినాథ హోమం, దత్తాత్రేయ స్వామి జననం, డోలారోహణ, ఉపనయనం, గోపాల కాల, భిక్షాటన, తీర్థ ప్రసాదములు, మహాప్రసాదము చేపట్టనున్నారు. సాయంత్రం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా దత్తాత్రేయ స్వామిపల్లకీ సేవ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు.



ఆలయంలో నంద దీపం



ధుని మందిరం



యూనిట్-1 పంప్‌హౌస్ వద్ద పుష్కలంగా ఉన్న ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్

నర్సాపూర్(జి) వద్ద భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రధాన కాల్వ

సా..గుతున్న 27 ప్యాకేజీ పనులు!

● ముందుకు సాగని పనులు ● ప్రారంభం కాని పిల్ల కాల్వల పనులు ● రైతుల అభ్యంతరాలే కారణం ● నీరుగారుతున్న ప్రభుత్వ ఆశయం

దిలావర్‌పూర్, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): బీడు భూములను సాగులోకి తెచ్చి రైతును రాజు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం 27 ప్యాకేజీ హై లెవల్ కెనాల్ పనులు కొనసా..గుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు నిర్మించిన కాల్వలు ఆనవాళ్లు కోల్పోయి అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లోని 50వేల ఎకరాల బీడు భూములను సాగు భూములుగా మార్చాలన్న లక్ష్యంతో 2009లో ఎమ్మెల్యేగా ఉన్న అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కృషితో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం సుమారు రూ.800 కోట్ల నిధులు మంజూరు చేసింది. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పేరుతో పనులు ప్రారంభించారు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ప్రాణహిత చేవెళ్ల పేరు మార్చి కాళేశ్వరం 27 ప్యాకేజీగా నామకరణం చేశారు. తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ స్వయంగా కాళేశ్వరం పేరును శ్రీకాల్వ లక్ష్మీ నరసింహా స్వామి 27 ప్యాకేజీగా పేరును మార్చి అదనంగా రూ. 200 కోట్లు మంజూరు చేశారు.

50 వేల ఎకరాలకు సాగు నీరు లక్ష్యం

నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్‌పూర్, నర్సాపూర్(జి), సారంగాపూర్, లక్ష్మణచాంద, మామడ, ముథోల్ నియోజకవర్గంలోని కుంటాల మండలంలోని 50వేల ఎకరాలకు సాగు నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 27 ప్యాకేజీని నిర్మాణం చేపట్టింది. ఇందుకోసం దిలావర్‌పూర్ మండలంలోని గుండంపల్లి సమీపంలో ఉన్న గోదావరి నుంచి ఆయా మండలాలకు సాగు నీటిని పంపిణీ చేసేందుకు నిర్ణయించి గుండంపల్లి వద్ద పంప్ హౌస్‌ను నిర్మించారు. అక్కడి నుంచి అండర్ గ్రౌడ్ పైప్‌లైన్ ద్వారా నీటిని దిలావర్‌పూర్ శివారులోని గుట్ట వద్ద స్టేజ్2 పంప్ హౌస్ నిర్మించారు. ఇక్కడినుంచి వివిధ గ్రామాలకు సాగునీటిని సరఫరా చేసేందుకు కాల్వలు నిర్మించారు. గుట్టమీది గ్రామాలతోపాటు సారంగాపూర్ మండలానికి నీటిని పంపేందుకు సొరంగమార్గం తవ్వారు. సొరంగమార్గం ద్వారా వెళ్లి నీరు కదిలివద్ద ఎత్తిపోసి కాల్వల ద్వారా భూములకు నీటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

మూడు యూనిట్లుగా విభజన

27 ప్యాకేజీ పనులను మూడు యూనిట్లుగా విభజించారు. ఒక్కొక్క యూనిట్‌కు కొన్ని మండలాలను కేటాయించారు.

మొదటి యూనిట్..

మొదటి యూనిట్ ప్రధానకాల్వ 26 కిలోమీటర్లు కాగా, దీనికింద సుమారు 33వేల ఎకరాల సాగు లక్ష్యం నిర్దేశించారు. అయితే ఈయూనిట్ కింద దిలావర్‌పూర్, కుంటాల, నర్సాపూర్ (జి), నిర్మల్‌రూరల్ మండలాలను చేర్చారు. నీటి పంపిణీకి పంపుహౌస్ సిద్ధంగా ఉంది.

రెండో యూనిట్

రెండో యూనిట్ ప్రధాన కాల్వ పొడవు 7కిలోమీటర్లు ఈ కాల్వ కింద 4వేల ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్ణయించారు. దీనికింద గుట్టమీది గ్రామాలైన మాడెగాం, కదిలి, కుస్లీ గ్రామాలను చేర్చారు. గుట్ట పైకి పైప్‌లైన్ నిర్మాణం పూర్తికాగా ఇంకా పిల్ల కాల్వల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంది. మూడో యూనిట్ దీని ప్రధాన కాల్వ పొడవు 15 కిలోమీటర్లు. ఈ కాల్వ కింద 13వేల ఎకరాలు సాగు లక్ష్యం. ఈ యూనిట్ కింద మామడ మండలంలోని బీడు భూములను సాగులోకి తీసుకురావాలన్న లక్ష్యంగా కాగా ఇంకా పనులు కొనసాగుతూనే ఉన్నాయి.

మారిన గుత్తేదారులు..

27 ప్యాకేజీ పనులు చేసేందుకు ఇప్పటివరకు ఇద్దరు గుత్తేదారులు మారారు. మొదట్లో పనులు చేపట్టిన గుత్తేదారు దాదాపు 75 శాతం పనులు పూర్తి చేసి ఎందుకో చేతులెత్తేశాడు. తిరిగి టెండర్లు పిలిచి మరో గుత్తేదారుకు పనులను అప్పగించారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేయాల్సిన గుత్తేదారు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.



కదిలి గుట్టకు చేసిన సొరంగం

ఆనవాళ్లు కోల్పోతున్న కాల్వలు

ఎస్సారెస్పీ నుంచి నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లోని మండలాలకు సాగునీటి పంపిణీ చేసేందుకు స్టేజ్2 పంప్ హౌస్ వరకు సుమారు 11.8 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువ అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ నిర్మించగా అందుకు 4.36 ఎకరాల భూమిని సేకరించారు. అయితే ప్రధానకాల్వ నుంచి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు నీటిని పంపిణీ చేసేందుకు నిర్మించిన కాల్వలు నాసిరకంగా నిర్మించారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జూలైలో కురిసిన వర్షాలకు కాలువలు కొట్టుకుపోయాయి. పంట చేలల్లో ఇసుక మేటలు వేసి రైతులు నష్టపోయారు. వర్షాలకు కాల్వలు కొట్టుకుపోయి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడం అధికారుల అలసత్వాన్ని సూచిస్తోంది.

పిల్ల కాల్వల నిర్మాణానికి ఇబ్బందిగా మారిన భూసేకరణ

ఇప్పటికే నిర్మించిన ప్రధాన కాల్వలు నీరు పారకుండానే ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితికి రాగా, పిల్ల కాల్వల నిర్మాణానికి భూ సేకరణ అధికారులకు ఇబ్బందికరంగా మారింది. మొదటి యూనిట్ కింద 33వేల ఎకరాలకు సాగునీటి సరఫరాకు అన్నిసిద్ధం కాగా పిల్ల కాల్వల నిర్మాణం జరుగక జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది.



దిలావర్‌పూర్ శివారులో నిర్మించిన యూనిట్-2 పంప్ హౌస్

అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలి



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు

ఉట్నూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండలం పులిమడుగు, ఆందోలి గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తాను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించామని బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ తెలిపారు. ఉట్నూర్ మండలంలోని పులిమడుగు అంగన్‌వాడీ కేంద్రంలో గత నాలుగు నెలల నుంచి సిబ్బంది లేక గ్రామంలోని పిల్లలు ఇబ్బందికి గురవుతున్నారని బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ తెలిపారు. పులిమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పని చేసిన టీచర్ ఇచ్చోడ అంగన్‌వాడీ కేంద్రానికి ప్రమోషన్‌పై వెళ్లడంతో పులిమడుగు అంగన్‌వాడీ కేంద్రానికి సిబ్బందిని నియమించక పోవడం శోచనీయమనిపేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణకు ఆయాకూడా లేక పోవడంతో కేంద్రానికి తాళం వేసి ఉంటుందన్నారు. పులిమడుగు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి సిబ్బందిని నియమించి పసిపిల్లల విద్యాభ్యాసానికి తొడ్పడగల రని,అదే విధంగా అందోలి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం అద్దె భవనంలో నిర్వహిస్తున్నందున అందోలి గ్రామంలో ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేయగలరని ప్రాజెక్టు అధికారిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాబా శ్యామ్, క్రాంతి, సాజిద్, సాయితేజ్ తదితరులు పాల్గొన్నారు.

andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.3 : కనిష్ఠం 22.9

నిర్మల్ జిల్లా వార్తలు



శుక్రవారం 6 డిసెంబరు 2024

అభివృద్ధి పనులకు పొలిటికల్ బ్రేక్



- జిల్లా ఆగిన చెక్ డ్యామ్‌ల నిర్మాణ పనులు
- 19 చెక్ డ్యామ్‌లకు రూ.100 కోట్లు మంజూరు
- రూ.60 కోట్ల అమృత్ 2 పనులదీ అదే తీరు
- రాజకీయ ఒత్తిళ్లతోనే గుత్తేదారుల వెనుకడుగు

నిర్మల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పలు అభివృద్ధి పనులకు పొలిటికల్ బ్రేక్ పడుతోంది. ప్రభుత్వం పలు రకాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినప్పటికీ రాజకీయ ఒత్తిళ్ల కారణాలతో ఆ పనులు ఇప్పటికీ మొదలు కావడం లేదు. టెండర్లు పూర్తయి ఆ టెండర్లను గుత్తేదారులు దక్కించుకున్నప్పటికీ వారు పనులను చేసేందుకు వెనుకడుగు వేస్తుండడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే గుత్తేదారులు పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదంటున్నారు. కాగా జిల్లాలో నిర్మించతలపెట్టిన 19 చెక్‌డ్యామ్‌ల పనుల ప్రారంభానికి రాజకీయ ఒత్తిళ్లు అడ్డు తగులుతున్నాయని అంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ 19 చెక్ డ్యామ్‌ల నిర్మాణాల కోసం 114 కోట్ల 68 లక్షల రూపాయలతో ప్రతిపాదనలను రూపొందించారు. అయితే అప్పటి ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను ఆమోదించినప్పటికీ నిర్మాణ వ్యయాన్ని మాత్రం 101 కోట్లకు కుందించింది. నిర్మల్ నియోజక వర్గంలో స్వర్ణనది, మేడిపల్లి వాగుపైన 6 చెక్ డ్యామ్‌ల కోసం 34 కోట్ల రూపాయ లను, ముథోల్‌ని యోజకవర్గంలో సుద్దవాగు, బిదిరెల్లి వాగు, కప్పి వాగు, డోడర్న, జరి వాగులపై మొత్తం తొమ్మిది చెక్ డ్యామ్‌ల నిర్మాణాల కోసం 43 కోట్ల రూపాయ లను, ఖానాపూర్ నియోజకవర్గంలో కడెం వాగు ప్రవా హంపై నాలుగు చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు 29 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ ఆ నిధులను మాత్రం విడుదల చేయలేదు. అయితే ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి నిధులను విడుదల చేసింది. దీని కారణంగా టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ఇదే పనులు దక్కించుకున్న గుత్తేదారులపై రాజకీయ ఒత్తిళ్లు తీవ్రమయమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఒత్తిళ్ల కారణంగానే కాంట్రాక్టులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనులను చేపట్టేందుకు ముందుకు రావడం లేదంటున్నారు.



పనులు చేపట్టాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు నిధులు మంజూరైనప్పటికీ దీనికి సంబంధించిన నిధులను మాత్రం విడుదల చేయలేదు. అయితే అంతలోనే ఎన్నికలు రావడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఈ పనులను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. అన్ని శాఖలలో కూడా అప్పటి ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను నిలిపి వేసి మళ్లీ ఆ పనులకు సంబంధించిన తాజా అంచనాలతో ప్రతిపాదనలను రూపొందింపజేశారు. ఇందులో భాగంగానే 19 చెక్ డ్యామ్‌ల నిర్మాణాల టెండర్లను సైతం రద్దు చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భావించింది. అయితే ప్రస్తుత ధరలను పరిగణలోకి తీసుకొని ఈ పనుల టెండర్ల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడమే కాకుండా అప్పట్లో టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లే తిరిగి పనులు చేపట్టాలంటూ కూడా ప్రస్తుత ప్రభుత్వం ఆదేశించింది. మొదట్లో పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపని కాంట్రాక్టర్లు కొద్ది రోజుల తర్వాత ఈ పనులను చేపట్టలేమంటూ వెనుకడుగు వేస్తుండడం చర్చనీయాంశమవుతోంది.



వెంగ్వాపేట్ సమీపంలో స్వర్ణ వాగుపై నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం ఇదే

అమృత్ 2 పథకానిదీ అదే పరిస్థితి...

జిల్లా కేంద్రమైన నిర్మల్ మున్సిపాలిటీలో తాగునీటి పథకాల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా అమృత్ 2 పథకం కింద 60 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. అయితే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లపై రాజకీయ ఒత్తిళ్లు తీవ్రమవడంతో ఆ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ వెనుకడుగు వేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఓ నేత ఒత్తిళ్ల కారణంగానే పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు భయపడుతున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే అమృత్ 2 పథకంకు సంబంధించిన 60 కోట్ల నిధులతో తాగునీటి పథకాల పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఈ నిధులను గడువులోగా ఖర్చు చేయాలన్న నిబంధన ఉండడంతో అధికారులు సైతం హైరానాకు గురవుతున్నారు. నిర్దేశిత గడువులోగా కాంట్రాక్టర్లు పనులు చేయనట్లయితే ఆ నిధులు వెనక్కి మళ్లిపోయే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు.

రాజకీయ ఒత్తిల్లే కారణం..

నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన 15 చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలపైన, అమృత్ 2 పనులపైన రాజకీయ ఒత్తిళ్లు ప్రభావం చూపుతున్నాయని అంటున్నారు. ఈ పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చిన గుత్తేదారులకు రాజకీయ నేతలు పరోక్ష హెచ్చరికలు జారీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి చెక్ డ్యామ్‌ల నిర్మాణాల వ్యవహారం ఇరిగేషన్ శాఖలోను అమృత్ 2 పథకం మున్సిపాలిటీలోను, రాజకీయ వర్గాల్లోను హాట్‌టాపిక్‌గా మారుతోంది. రాజకీయ నేతలు గుత్తేదారులకు పరోక్షంగా నిబంధనలు విధిస్తున్న కారణంగా పనుల నిర్మాణాలకు ఆటంకమవుతోందని అంటున్నారు. ఈ రాజకీయ నేతల ఒత్తిళ్ల కారణంగా నిధులు మంజూరైనప్పటికీ పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని పేర్కొంటున్నారు.

వైభవోపేతంగా విగ్రహ ప్రతిష్ఠాపన



1. ప్రతిష్ఠాపన పూజలు చేస్తున్న పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతి 2. వేద పండితుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి

భైంసా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని ముథోల్ మండలం ఆష్ట గ్రామంలో గురువారం శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ సహిత ఆదిత్యాది నవగ్రహ పూర్వ ధ్వజ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. మంగళవారం ప్రారంభమైన వేడుకలు గురువారం విగ్రహాల ప్రతిష్ఠాపనతో ముగిసాయి. శ్రీశ్రీశ్రీ రంగంపేట పీఠాధీశ్వరులు జగత్ గురువులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీస్వామి చేతుల మీదుగా ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శాస్త్రోక్తంగా జరిగాయి. వేడుకలలో భాగంగా గురువారం ప్రాతఃకాల పూజలు చేపట్టిన అనంతరం ఉత్తరాషాడ నక్షత్ర యుక్త లగ్న పుష్కరాంశ సుముహూర్తమున యంత్రమూర్తి ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ మహాపూజలు నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతి, బ్రాహ్మణ సన్మానం చేపట్టారు. ఆష్ట గ్రామ రామాలయ ట్రస్టు, వీడీసీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన మహోత్సవలు మూడు రోజుల పాటు భక్తుల కోలాహం మధ్య ఘనంగా జరిగాయి. ముథోల్ మాజీ ఎమ్మెల్యేలు బోస్లే నారాయణరావ్ పాటిల్, జి.విఠల్‌రెడ్డి, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సింధే ఆనంద్‌రావ్ పాటిల్‌లు ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రయోజనకరం

- కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం మహిళలకు ప్రయోజనం కలిగిస్తోందని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం నిర్మల్ బస్టాండ్‌లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో మహిళల భాగస్వామ్యం పెరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు డిపోకు 63 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. ఈ పథకంతో మహిళలు, విద్య, వైద్య సేవలు పొందగలుగుతున్నారని తెలిపారు. మహిళా సాధికారిత సాధించేందుకు ఇలాంటి పథకాలు దోహదపడతాయన్నారు. మహిళల రద్దీ దృష్ట్యా ఆయా మార్గాల్లో బస్సుల సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ ఆర్ఎం ప్రణీత్ కుమార్, నిర్మల్ డీఎం ప్రతిమారెడ్డి, తహసీల్దార్ రాజు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులను భద్రపరిచే బాధ్యత అధికారులదే



సారంగాపూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ రికార్డులను భద్రపరిచే బాధ్యత విధులు నిర్వహిస్తున్న అధికారులదేనని అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. రెవెన్యూ రికార్డులు భద్రపరిచే విషయంలో సంబంధిత అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జామ్‌లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యాన్ని కొనుగోలు చేసి, వెంటది వెంటనే కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు పంపించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు. ఈయన వెంట తహసీల్దార్ శ్రీదేవి, రెవెన్యూ సిబ్బందిలు ఉన్నారు.

జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం

అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన అసిస్టెంట్ ప్రొఫెసర్ పీజీ రెడ్డి, కార్యదర్శిగా ఎన్నికైన అసిస్టెంట్ ప్రొఫెసర్ రవిలను గురువారం వశిష్ఠ డిగ్రీ కళాశాలలో వశిష్ఠ విద్యాసంస్థల డైరెక్టర్ వి. సత్యనారాయణ గౌడ్, ప్రిన్సిపాల్ అఖిలేష్ కుమార్‌లు కళాశాల తరఫున శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల హక్కులకై పోరాడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు భీమ్ రావు, గంగాధర్, సూర్య, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి సీఎం కప్ 2024 పోటీలు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్మల్ పట్టణ కేంద్రంలో ఈ నెల 10 నుండి సీఎం కప్ 2024 పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ తెలిపారు. గురువారం సీఎం కప్ పోటీల నిర్వహణపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అయిన సందర్భంగా పెద్ద ఎత్తున విజయోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా పట్టణ మున్సిపల్ పరిధిలో 10, 11, 12న పోటీల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆన్‌లైన్ పద్ధతిలో సీఎం కప్ తెలంగాణ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజల రక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

పెంబి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రజల రక్షణ చర్యలో భాగంగానే పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం అని సీఐ సైదారావు అన్నారు. గురువారం మండలంలోని మందపల్లి గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సరైన అనుమతి లేని 76 బైక్‌లను, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి. వాహనదారుల వెంట లైసెన్స్ పేపర్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంబి ఎస్సై సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

దిలావర్‌పూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో దిలావర్‌పూర్ కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కేజీబీవీకి చెందిన ఎం. రమ్య, బి. స్నేహ, ఎన్. అక్షయ, ఎస్. అడెల్లా కాంస్య పథకాలు సాధించారని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం. అపర్ణ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎస్‌వో అపర్ణ, పీఈటీ ఏ. జయ, ఉపాధ్యాయ బృందం, బాక్సింగ్ సెక్రటరీ చందుల స్వామి అభినందించారు.

సోన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సోన్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థిని అభినయ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ఎస్‌వో లతాదేవి తెలిపారు.

బాలికపై అత్యాచారయత్నం.. నిందితుడికి నాలుగేళ్ల జైలు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ మండలంలో జరిగిన బాలికపై అత్యాచార యత్నం ఘటనలో ఎల్లుల చందు అలియాస్ చంద్రశేఖర్ అనే వ్యక్తికి పోక్సో కోర్టు న్యాయాధికారి ఏ. కర్ణకుమార్ నాలుగేళ్ల జైలుశిక్షతో పాటు రూ. 5 వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. 2021, మార్చి 31వ తేదీన ఈ ఘటన చోటు చేసుకుంది. బాలిక తల్లి ఫిర్యాదుతో అప్పటి ఎస్సై కేసు నమోదు చేశారు. ఆ తర్వాత విచారణ జరిపి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్పెషల్ పీపీ విశ్వాస్ రెడ్డి 10మంది సాక్షులను విచారించగా నేరం రుజువైంది. దీంతో పోక్సో కోర్టు న్యాయాధికారి ఏ. కర్ణకుమార్ నిందితుడు చంద్రశేఖర్‌కు నాలుగేళ్ల జైలుశిక్ష విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు.

- **నేరం చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరు : ఎస్పీ**

సమాజంలో నేరం చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని ఎస్పీ జానకీషర్మిల తెలిపారు. అత్యాచారయత్నం ఘటనలో నేరస్థుడికి శిక్షపడేలా కృషి చేసిన అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, పీపీ విశ్వాస్ రెడ్డి, లైజన్ అధికారి జైకిష్టు, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ గౌడ్‌లను ఎస్పీ అభినందించారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయండి

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



మాట్లాడుతున్న ఆకునూరి మురళి, పక్కన కలెక్టర్, జిల్లా అధికారులు



హాజరైన అధికారులు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలన్నారు. తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేశారు. నాణ్యమైన విద్య అందించాలన్నారు. ప్రమాణాలు పెంచే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలల్లో ఆరోగ్యకర వాతావరణం సృష్టించాలన్నారు. ఉపాధ్యాయులు కార్యాచరణ రూపొందించుకొని వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. విదయతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య, వసతుల కల్పన, భోజనం అందజేత, తదితర వాటిపై వివరించారు. మంగళ, శుక్రవారాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్, డీఈవో రామారావు, అధికారులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీతో పాటు పాఠశాలల తనిఖీ



బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల హాస్టల్‌లో వంటశాలను పరిశీలిస్తున్న రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, వైస్ చాన్సలర్ గోవర్ధన్

బాసర, డిసెంబరు, 5 : (ఆంధ్రజ్యోతి) : బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. గురువారం బాసర ట్రిపుల్ ఐటీని విద్యా కమిషన్ చైర్మన్ సందర్శించి విద్యార్థులు, అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమైన అంశాలను చర్చించారు. విద్యావ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరంగా చర్చించారు. విద్యార్థుల అభిప్రాయాలు, వారి అవసరాలు, సమాధానాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాకమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలు పొందారన్నారు. విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతీరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ, క్యాంపస్ వాతావరణం, బోధన నాణ్యత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థానాల్లో నిలవాలని కోరారు. వర్సిటీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, తదితర సౌకర్యాలను అధికారులు విద్యా కమిషన్ చైర్మన్‌కి వివరించారు. వంటగది తరగతి గదులు, బాలికల వసతిగృహాన్ని పరిశీలించి అధికారులకు విద్యా కమిషన్ చైర్మన్ పలు సూచనలు చేశారు. వంటగదిలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉండే సదుపాయాలు, ఫర్నిచర్ స్థితి, బోధన సామాగ్రి, సాంకేతిక వనరులు అందుబాటులో ఉంచాలని సూచించారు. మ్యూజిక్ జిమ్, బ్యాడ్మింటన్, కోర్టు సందర్శించి భద్రతా చర్యలు, సీసీ టీవీ, సెక్యూరిటీ మంచినీటి సరఫరా పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు.

పాఠశాలల తనిఖీ

బాసర క్యాంపస్ పర్యటన అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి చైర్మన్ ఆకునూరి మురళి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. బాసర మండలంలోని బిద్రెల్లి ప్రభుత్వ పాఠశాలను విద్యా కమిషన్ చైర్మన్ సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ముథోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ సంక్షేమ వసతిగృహాలు, తరగతి గదులను కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలు వసతి గృహాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికి మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతీరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు ప్రభుత్వ నియమాల ప్రకారం నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనశాల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ఐఎఫ్‌టీ మాజీ డైరెక్టర్ మురళిదర్శన్, కార్యాలయ పర్యవేక్షకులు రణధీర్ సాగి, జిల్లా విద్యాశాఖా .దికారి పీ. రామరావు, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, మోహన్ సింగ్, శ్రీనివాస్, ముథోల్ మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దార్‌లు పవన్ చంద్ర, శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్(జి) కేజీబీవీలో తనిఖీ

నర్సాపూర్(జి), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలని కేజీబీవీ పాఠశాలను రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి జిల్లా కలెక్టర్ అభిలాషతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. వంటకు ప్రభుత్వ నియమాల ప్రకారం నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనశాల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, మోహన్ సింగ్, తహసీల్దార్ సోమ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న విద్యా కమిషన్ చైర్మన్

సంక్షిప్త సమాచారం

వెబ్ కౌన్సిలింగ్ బాధితులకు న్యాయం చేయండి : టీటీయూ

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : వెబ్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీల్లో బాధితులకు న్యాయం చేయాలని టీటీయూ నాయకులు గురువారం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతిపత్రం అందజేశారు. ఇటీవల డీఎస్సీలో మిగిలిపోయిన ఖాళీల్లో నియమించాలని కోరారు. వెబ్ కౌన్సిలింగ్‌పై అవగాహన లేకపోవడంతో ఉపాధ్యాయులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు విన్నవించినా ప్రయోజనం జరుగలేదన్నారు. అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరోగ్య వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలి

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫారంలో వివరాలు నమోదు చేయాలని జిల్లా వైద్యాధికారి రాజేందర్ సూచించారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వ్యాధులు, పరీక్షల వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. 9న మైక్రో ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే వివరాలు నమోదుకు ఆదేశించారు. డాక్టర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పలుచోట్ల చిరుజల్లులు

నిర్మల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గురువారం పలుచోట్ల వర్షం కురిసింది. జిల్లా కేంద్రంలో చిరుజల్లులు కురిశాయి. జిల్లా వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై ఉంది. ఆకాశం మేఘావృతమై ఉండడంతో చలి తీవ్రత తగ్గింది. పలుచోట్ల ఉక్కపోత వాతావరణం నెలకొంది. జిల్లాలో అత్యల్పంగా 22 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

డీసీసీని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.శ్రీహరి రావును గురువారం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రొద్దుటూరు సమరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ హర్షదుద్దీన్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ తదితరులున్నారు. డీసీసీ వారిని అభినందించారు. గ్రంథాల చైర్మన్ అర్జుమన్ అలీ, ఏఎంసీ భీమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య



నర్సాపూర్(జి), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన గాదరి అరుణ(40) కడుపునొప్పి భరించలేక బుధవారం పురుగుల మందు తాగింది. ఈ విషయం తన కుటుంబ సభ్యులకు తెలిపింది. వెంటనే తన కుటుంబ సభ్యులు నిర్మల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం నిర్మల్‌లోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మృతి చెందింది. మృతురాలి మేనమామ గుండోల్ల దత్తురాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు నర్సాపూర్(జి) ఎస్సై హన్మాండ్లు తెలిపారు.